# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తల్లిని కావాలన్న కల ఇంకా సజీవమే - సమంత

...సినిమాలో


తెలంగాణ ఎడిటర్: విప్పల చంద్రశేఖర్ | మంగళవారం 12-11-2024 | పేజీలు: 8 | వెల : అమూల్యం


## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరోసారి ఐఏఎస్ లను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. టూరిజం కల్చరల్ సెక్రటరీగా స్మితా సబర్వాల్, బీసీ వెల్ఫేర్ సెక్రటరీగా శ్రీధర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్గా ఇలంబర్తి, ట్రాన్స్కో సీఎండీగా కృష్ణ భాస్కర్, ట్రాన్స్పోర్ట్ కమిషనర్గా సురేంద్ర మోహన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్గా శ్రీజన, ఆయుష్ డైరెక్టర్గా చిట్టెం లక్ష్మి, ఆరోగ్యశ్రీ సీఈవోగా శివశంకర్, ఇంటర్మీడియట్ డైరెక్టర్గా కృష్ణ ఆదిత్య, లేబర్ కమిషనర్గా సంజయ్ కుమార్, జీఏడీ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్గా హరికిరణ్లను బదిలీ చేశారు.

## సచివాలయం పరిధిలో 144 సెక్షన్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయ ప్రాంతంలో ఆంక్షలు విధించింది. సచివాలయం నుంచి 500 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధించింది. ధర్నాలు, ర్యాలీలను నిషేధించింది. ఇందిరాపార్క్‌లో ధర్నాలు, ర్యాలీలు తీసుకోవచ్చని పోలీసులు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే సచివాలయంలో వాస్తు మార్పులు చేసిన విషయం తెలిసిందే. లుంబిని పార్క్ ఎదురుగా ఉన్న ప్రధాన గేట్‌ను శాశ్వతంగా మూసివేసింది. ఎన్టీపార్క్ వైపు ఈశాన్యంలో మరో గేటు నిర్మాణం చేసేందుకు నిర్ణయించింది. ఈ గేటు నుంచే ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయంలోకి వెళ్లనున్నారు. ఇక సౌత్ ఈస్ట్, నార్త్ ఈస్ట్ గేట్లను కలుపుతూ 27 ఫీట్లతో రోడ్డు మార్గాన్ని నిర్మించడానికి అనుమతులు ఇచ్చిన సంగతి తెలిసిందే.






# హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడాలి

### కొత్తగా 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు


### పదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు

- గంజాయి, డ్రగ్స్ రాష్ట్రంలోకి రాకుండా ఉక్కుపాదం
- బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల 1.05 లక్షల మంది ప్రయోజనం
- నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ ఇప్పుడు లాభాల బాటలో
- అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లకు నియామక పత్రాలను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడే ప్రయత్నాల్లో భాగంగా త్వరలోనే సమగ్రమైన విధానం ప్రకటిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టనున్నట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. నగరంలోని రవాణా శాఖ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లకు నియామక పత్రాలను అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ గడిచిన పది నెలల్లో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివరించారు. నగరంలో (మిగతా 2వ పేజీలో)



### రాష్ట్రంలో పెట్టుబడులకు 'సైబర్ వ్యూ' ఆసక్తి

మంత్రి శ్రీధర్ బాబు


5



### వైభవంగా దర్శకుడు క్రిష్ వివాహం

దర్శకుడు క్రిష్ పెళ్లి చేసుకున్నారు. డాక్టర్ ప్రీతి చల్లాను ఆయన వివాహమాడారు . హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అతి కొద్దిమంది అతిథులు హాజరైనట్టు సమాచారం. వెడ్డింగ్ ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రీతి టీమ్.. వారికి శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. హైదరాబాద్‌కు చెందిన ప్రీతి గైనకాలజిస్ట్‌గా పని చేస్తున్నారు.


7




### స్విగ్గీ, జొమాటో దూకుడు..

మరిన్ని కొత్త సేవల్లోకి ఫుడ్ ప్లాట్‌ఫామ్స్?

6



### అందుకే లఖ్‌నవూ నుంచి బయటికి వచ్చా..

కేఎల్ రాహుల్

8



### మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలి

2

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని హన్మకొండలోని వేయిస్తంభాల గుడిలో ఈ నెల 15న నిర్వహించనున్న లక్ష దీపోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని ఆహ్వానించారు. వరంగల్ ఓ సిటిలోని (మిగతా 5వ పేజీలో)

### వేయి స్తంభాల గుడిలో లక్ష దీపోత్సవానికి రావాలంటూ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

## పచ్చని పొలాల్లో ఫార్మా చిచ్చు

### కిసాన్ హటావో అంటున్న రేవంత్ రెడ్డి

### ఆగ్రహం వ్యక్తం చేసిన హరీశ్ రావు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



గరీబీ హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే..ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని రేవంత్ రెడ్డి పిలుపుని స్తున్నాడని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా ఫార్మా సిటీ ఘటన పట్ల ఆయన ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని దుయ్యబట్టారు. ఈరోజు ఆ రాయి ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందని, అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద (మిగతా 2వ పేజీలో)



### శాంతిభద్రతల వైఫల్యానికి వికారాబాద్ ఘటనే నిదర్శనం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యానికి వికారాబాద్‌లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగి న దాడే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సోమవారం కేటీఆర్ ఎక్స్ వేది కగా స్పందించారు.సీఎం సొంత నియోజకవర్గంలోనే ఏకంగా కలెక్టర్‌పై రైతులు తిరగబడ్డారని అన్నారు. "సీఎం మూరత్వం వల్ల అధికారులు దెబ్బలు తింటు న్నారు.రేవంత్‌రెడ్డి దురాశ, (మిగతా 2వ పేజీలో)

### లారీటైర్ కింద చిక్కుకున్న మహిళను కాపాడిన బండి సంజయ్

2

### కంటికి దగ్గర... కాలికి దూరం..

మానేరు వాగుపై మైలారం మైసమ్మ గుట్ట నుండి కరీంనగర్ కి బ్రిడ్జి నిర్మించాలని కలెక్టరేట్ ముందు బ్రిడ్జి జేఏసీ నేతల నిరసన దీక్ష

4



# మోదీ కూటమితో ముస్లింలకు ముప్పు

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మోదీ కూటమీతో ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రతిసారి ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారని, కానీ, రాష్ట్రంలోనే కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత వరకు అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి నివాళులు అర్పించారు. మోదీ కూటమీతో రాజ్యాంగం సైతం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనే రెండే వర్గాలు ఉన్నాయని, ఒకటి ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టే మోదీ వర్గం, మరోకటి దేశంలో సమైక్యతకు పాటుపడే గాంధీ వర్గంమని ఆయన అభివర్ణించారు. ప్రాంతీయ పార్టీలు స్థానిక ముస్లింలతో మమేకమైనట్లు నటిస్తూ డిల్లీలో మోడీ పంచనా చేరుతున్నారని ఆరోపించారు. మైనారిటీలు మోడీ పరివార్‌తో ఉండాలో, గాంధీ పరివార్‌తో కొనసాగాలో నిర్ణయించుకోవాలని సూచించారు. మహారాష్ట్రలో మహావికాస్ కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృ షి చేయాలని, దేశంలో మోదీని ఓడించి.. రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని పిలుపునిచ్చారు.

### రెండుకళ్లుగా హిందూ , ముస్లీంలు

రాష్ట్ర ప్రభుత్వం హిందూ ముస్లింలను రెండు కళ్లలా భావిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపించడానికి అందరి సహకారం కావాలని కోరారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోకపోవడంతో మంత్రి వర్గంలో స్థానం కల్పించలేకపోయామన్నారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా షబ్బీర్ అలీని, ఎమ్మెల్సీగా ఆమెర్ అలీ ఖాన్‌కు అవకాశం కల్పించామని, 8 కార్పొరేషన్ చైర్మన్ పదవులు మైనారిటీలకు ఇచ్చామని గుర్తు చేశారు. దివంగతం వైఎస్ తరువాత ఇప్పటి వరకు సీఎంఓ లో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంఓలో ఒక మైనారిటీ అధికారిని నియమించిందని అయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హాయంలో మైనారిటీ వాట మైనారిటీలకు తప్పకుండా ఉంటుందని, ఎలాంటి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా అందించే మౌలానా అబుల్ కలాం ఆజాద్ , మఖ్దూమ్ అవార్డులు, లైఫ్‌టైమ్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టెమ్రీస్ వైస్ ప్రెసిడెంట్ ఫహీమ్ ఖురేషీ, తెలంగాణ ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిన్ అహ్మద్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, ఇతర నేతలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలి

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, నూతన భవనా లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజే యాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యాస్పి రేషన్ లక్ష్యాల సాధనపై విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో అగ్రగామ గా నిలిచి దేశానికి రోల్ మోడల్ గా ఉండాలని ఆయన సూచించారు. పారమీట ర్స్ పై అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధిని పరు గులు పెట్టించాలని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు ఏం కావాలో అధికారులకు సంపూర్ణమైనటు వంటి అవగాహన ఉండాలని అట్టి నివేది కలను తనకు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృ షి చేస్తానని తెలిపారు. ప్రతి గర్భిణీ ఆరో గ్యంగా ఉండాలని గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపా రు.ఆరోగ్య వంతమైన బిడ్డ జన్మిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఆయన పేర్కొ న్నారు. చిన్నారుల గర్భిణీల బాలిం తల వివరాలను నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టా లని చెప్పారు.జిల్లాలో యాస్పిరేషన్ పారామీటర్లు 95 శాతం పైగా నమోదులు చేస్తున్నారని అభినందించారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టాలో అధికారులు సూచనలు చేయాలని సూచిం చారు.చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందిం చేందుకు గణపురం మండలం చెల్పూర్‌లో మిల్లెట్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ భూమిని బట్టి పంటలు సాగు చేపట్టేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్ర మాలు చేపెట్టాలని తెలిపారు. సంప్రదాయ పంటల సాగుకు స్వస్థి చెప్పి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.మార్పిడి విధా నం ద్వారా మాత్రమే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. గిరి వికాసం క్రింద 186 సర్వీసులు మంజూరు చేశామని అలాగే మరొక 136 సర్వీసులు మంజూరు చేయాల్సి ఉందని తక్షణ మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపా రు. రైతు సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి పంట సాగుపై రైతులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.అన్ని పాఠశా లలో మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయా లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పారామీటర్లు లక్ష్య సాధనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ ఇండికేటర్లు నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. 30 ఏళ్లు పైబడిన వాళ్లందరికీ మధుమేహ,బీపీ పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడతున్నట్లు తెలిపారు.బిపి, మధుమేహ పరీక్షలు నిర్వ హిస్తూ వారిని ఫాలో అప్ చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నా మని తెలిపారు. అంబా కార్డులు జనరేట్ చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపా రు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లారీటైర్ కింద చిక్కుకున్న మహిళను కాపాడిన బండి సంజయ్





**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ రోడ్డు ప్రమాదా నికి గురైన ఓ యువతిని కాపాడారు. ఈ ఘటనలో గాయపడ్డ ఆమెను తన సొంత కాన్వాయ్‌లో ఆసుప త్రికి తరలించారు. సకాలంలో వైద్య సహాయం అందే లా తక్షణ చర్యలు చేపట్టారు. ఫలితంగా ఆ యువతి కోలుకుంటోంది.ఆమె పేరు దివ్యశ్రీ. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం సింగాపూరం సమీపం లో సోమవారం రోడ్డు ప్రమాదానికి గురైంది. స్కూటీ పై వెళ్తోన్న ఆమెను ఓ భారీ లారీ అదుపు తప్పి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆమె ఆ లారీ ముందు చక్రా ల కిందికి వెళ్లింది. ఎడమ లారీటైర్ కింద చిక్కుకున్న

మహిళను కాపాడిన బండి సంజయ్‌ర్ కింద పడి ంది. ఈ విషయాన్ని గమనించిన వెంటనే లారీ డ్రైవ ర్ సడన్ బ్రేక్ వేశాడు.ఈ ఘటనలో ఆమె తల వెం ట్రుకలు చక్రాల్లో చిక్కుకుపోయాయి. దీనితో ఎటూ కదల్లేని స్థితికి చేరుకుంది. స్థానికులు ఆమెను కాపాడ టానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. అదే సమయంలో అటుగా వెళ్తోన్న బండి సంజయ్.. దీన్ని గమనిం చారు. వెంటనే తన కాన్వాయ్‌ని అక్కడే నిలిపివేశారు. తాను స్వయంగా కారు దిగి లారీ వద్దకు చేరుకు న్నారు. లారీటైర్ కింద చిక్కుకున్న మహిళను కాపాడి న బండి సంజయ్‌ర్ కిందికి వంగి ఆమె పరిస్థితి చూశారు.జాకీ ద్వారా లారీని పైకి ఎత్తి లారీటైర్ కింద చిక్కుకున్న మహిళను కాపాడిన బండి సంజయ్ ర్‌లో చిక్కుకున్న తలవెంట్రుకలను విడదీయాలంటూ లారీ డ్రైవర్, క్లీనర్‌ను ఆదేశించారు. తీవ్ర భయాందోళనలకు గురైన ఆ యువతికి ధైర్యం చెప్పారు. సురక్షితంగా కాపాడుతానంటూ భరోసా ఇచ్చారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆమెను కాపాడేంత వరకూ అక్కడే ఉన్నారు. సుమారు అరగంట పాటు అక్కడే గడిపారు. ఈ ప్రమాదం వల్ల రోడ్డుకు ఇరు వైపులా వాహనాల రాకపోకలు స్తంభించిపోగా.. వాటిని సైతం బండి సంజయ్ క్లియర్ చేశారు. ఆమెను వెలికి తీసిన తరువాత కారులో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యాన్ని అందించాలంటూ డాక్టర్లకు ఫోన్ చేసి చెప్పారు. చికిత్సకు సంబంధించిన అన్ని విషయాలను తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.



# హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి)

కాలుష్యం తగ్గించడం, మూసీ పునరుజ్జీవం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్ ఆటోలను అందుబాటులోకి తీసుకురానున్నామని స్పష్టం చేసారు. రవాణా శాఖలో లైసెన్స్, రిజిస్ట్రేషన్ వంటి సేవలు అందించడంలో ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, తెలంగాణలో గడిచిన పదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒక్కో చిక్కుముడి విప్పుతూ పది నెలల్లో 50 వేల వరకు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించిన సమయంలో తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసిన సందర్భం తనకు అత్యంత సంతృప్తిని కలిగించిన సందర్భాన్ని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. గృహ ప్రవేశాల్లాంటి శుభ సందర్భాల్లో మత్తు పదార్థాలు తీసుకుని బుకాయించే సంస్కృతి రానీయొద్దని, 10 నెలల్లో 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షలకు పైగా రైతులకు రుణమాఫీ చేశామన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల 1.05 లక్షల మంది మహిళలు ప్రయోజనం పొందారు. నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ ఇప్పుడు లాభాల బాటలో పయనిస్తోంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 పోస్టులకు గ్రూప్-I పరీక్షలు నిర్వహించామని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా చేపట్టిన అంశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పచ్చని పొలాల్లో ఫార్మా చిచ్చు

(మొదటి పేజీ తరువాయి)

చూపుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారన్నారు. ఫార్మా సిటీ కోసం నాడు కేసీఆర్ హైదరాబాద్ దగ్గర, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసాడన్నారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చినా దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో రేవంత్ రెడ్డి ఫార్మా చిచ్చు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.



జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందని ఆరోపించా రు. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని, పరిపా లన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇలా కాలో ఫార్మాసిటీకి వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు చేపట్టారు. వికారా బాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై గ్రామస్తులు రాళ్లతో దాడి చేశారు.ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు కలెక్టర్, తహశీ ల్దార్ లగచర్ల గ్రామానికి వెళ్లారు.అయితే ఊరికి 2కి.మీ. దూరంలో గ్రామసభ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. కలె క్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కలెక్టర్,తహసీల్దార్ వాహనా లపై గ్రామస్తులు దాడి చేశారు.ఈ దాడిలో మూడు వాహనాలు ధ్వం సమయ్యాయి.కలెక్టర్‌పై ఓమహిళ చేయి చేసుకున్నట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారీగా పోలీసులను మోహరించారు.

# శాంతిభద్రతల వైఫల్యానికి వికారాబాద్ ఘటనే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన రాహిత్యం వల్లే ఈ దుస్థితి తలెత్తింది. ఫార్మాసిటీ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్న భూములను రద్దు చేశారు. పదిచోట్ల ఫార్మాక్లస్టర్లు పెట్టాలనే ఆలోచన వల్లే ఇంత అలజడి రేగింది. సేకరి ంచిన భూములను అమ్ముకొని సొమ్ము చేసుకోవాలనుకున్నారు. ఇప్పుడు ఫార్మాసిటీ భవిత వ్యం ప్రమాదం లో పడిరది. కొడంగల్‌లో అన్నదాతల భూములు గుం జుకునే కుట్ర మొదల్కెంది.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజ ల్లో అసంతృప్తి, ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే భూస్థా పితం కాబోతోంది" అని కేటీఆర్ మండిపడ్డారు.

# నిర్దిష్ట వ్యవధిలోగా సర్వే పూర్తి చేయాలి

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను నిర్దిష్ట వ్య వధిలోగా పూర్తి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలుగునూర్ లోని పలు నివాస గృహాల్లో సర్వే జరుగుతున్న తీరును ఆర్.వి. కర్ణన్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సోమవారం పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యుమ రేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్నసమయంలో సర్వే పూర్తిచేయాలని సూచించారు. సర్వే పూర్తయిన ఫారాలను పరిశీలించారు. కుటుంబ యజమానితో మాట్లాడుతూ ఈ సర్వే కేవలం కులగణన కోసం మాత్రమే కాద ని, అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ సర్వే ఉపయోగ పడుతుందని అన్నారు. సర్వే కోసం కేటాయించిన ఎన్యుమరే టర్లు, సూపర్వైజర్ల సంఖ్యను గురించి జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సి పల్ కమిషనర్ చాహత్ బాజ్పే యి,మెప్మా పీడీ స్వరూపారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, జిల్లా పంచాయతీ అధి కారి రవీందర్, తహసిల్దార్ రాజే శ్వరి, డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య, ఎంఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ శ్రీకాంత్, కోపరే టివ్ సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి పాల్గొన్నారు.

# ఢిల్లీ వెళ్లిన కేటీఆర్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అతని బృందంతో సోమవారం హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కేటీఆర్ కలవనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో కేంద్రమంత్రికి కేటీఆర్ ఫిర్యాదు చేయను న్నారు. అమృత్ టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయని సృజన్ రెడ్డిపై కేటీఆర్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ. 8,888 కోట్ల విలువైన టెం డర్లను అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపణ లు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, తన బామ్మర్ది సృజన్ రెడ్డి కి టెండర్లు ఇచ్చారని బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోంది. అమృత్ టెండర్లపై కేంద్ర ప్రభుత్వం విచార ణ చేపట్టాలని కేటీఆర్ కోరుతున్నారు. రాష్ట్రంలో అమృత్ పథకం టెండర్లపై విచారణ జరిపి అక్రమాలు వెలికి తీయాలంటూ కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, టోచన్ సాహులకు లేఖ రాశారు. దీనిపై విచారణ చేసి నిజనిజాలు నిగ్గుతేల్చాలని, లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడే అవినీతిలో కేంద్రానికీ వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు లేఖ రాసిన విషయాన్ని కేటీఆర్ ఎక్స్ వేదికగా తెలిపారు. టెండర్లు, పనులు దక్కించుకున్న కంపెనీల వివరాలను కేంద్ర ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకం కింద తెలంగాణకు కేంద్రం కేటాయించిన రూ.1500కోట్ల విలువైన పనులను సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబసభ్యులకే కేటాయించు కున్నారని లేఖలో ఆరోపించారు.



# నిర్దిష్ట వ్యవధిలో సర్వే పూర్తి చేయాలి

ఆర్వి కర్ణన్

ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలంలోనీ అల్గునూర్లో పలు నివాస గృహాల్లో ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును ఆర్ వి కర్ణన్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సోమవారం పరిశీలించారు అనంతరం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్యుమారెటర్లు, సూపర్వైసర్లతో మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్న సమయంలోనే సర్వే చేయాలని సూచించారు




# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

న్యాయ విజ్ఞాన సదస్సుల్లో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్

ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,చిన్న ముల్కనూర్ లోని మోడల్ స్కూల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులను ఏర్పాటు చేశారు.ఈ న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమానికి జడ్జి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు సైబర్ క్రైమ్,డ్రగ్స్, చిన్నపిల్లలపై అఘాత్యాలు,ఫోక్సో చట్టం,బడికి వెళ్లాల్సిన పిల్లలను పనిలో పెడితే పెట్టె కేసులపై విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చెప్పిన మార్గాలను అనుసరించి ముందుకు సాగాలన్నారు.చిన్న వయసులోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని నిరంతరం వాటి కోసం కృషి చేయాలని చెప్పారు. సాంఘిక మధ్యమాలకు దూరంగా వుండాలని,వాటిని ఉపయోగించడం వల్ల జీవితంలో విలువైన సమయం వృధా అయిపోతుందని, గృహహింస, వరకట్నం,ఆన్లైన్ నేరాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్,పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి సుజాత,న్యాయవాది మహేష్,పి ఎల్ వి విశాలి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదివి శిఖరాలను అధిరోహించాలి..

ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ పాఠశాలలో నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.. అనంతరం పాఠశాలలో వంటగదిని, నిత్యవసర వస్తువులను పరిశీలించారు..విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలన్నారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి జీవితంలో ముందుకు పోయేలా ప్రోత్సాహం అందించాలని అన్నారు.పదవ తరగతిలో విద్యార్థులు 10/10 సాధించేలా కష్టపడి చదువుకోవాలని అన్నారు ..

# బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు

కుల గణన సర్వేకి ప్రజలు సహకరించాలి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ





బీసీ ల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదు అని,కేటీఆర్ బీసీ ల గురించి మాట్లాడే ముందు, పార్టీ అధ్యక్ష పదవి , కార్యనిర్వాహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు ,ఎస్సి లకు ఒక్కోటి ఇస్తే మీకు బీసీ ల గురించి మాట్లాడే అర్హత ఉంటుంది అనిబీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం

కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడ లో శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు తో కలిసి దర్శించుకున్నారు.స్వామి వారికి గోపూజ నిర్వహించి కోడే మొక్కులు చెల్లించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం విలేకరులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రతి తెలంగాణ పౌరుడు సహకరించాలని అన్నారు.ఇది ఎవరి సమాచారాన్ని తీసుకొని ఇబ్బంది పెట్టేందుకు కాదు అని,బలహీన వర్గాలకు మాత్రమే పరిమితమైంది కాదు అని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక కోసం తీసుకుంటున్న సమాచారం అని అన్నారు. కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏం చేసిందని అంటున్నారు అని,అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యా యం చేసిన, మీకు మాట్లాడే అర్హత ఎక్కడిది,మీ పార్టీలో బీసీ లకు ఎక్కడ న్యాయం ఉంది అని అన్నారు.సి ఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణలో జరుగుతున్న ఈ కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ వస్తుంది అని అన్నారు.కుల సర్వే ఇష్టం లేని బీజేపీ ,తెలంగాణలో బీసీ లకు అన్యాయం చేయాలని చూస్తున్న బీ ఆర్ ఎస్ కలిసి సర్వే పై అక్కడక్కడ అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు అని అన్నారు.జీవో నెంబర్ 18 ద్వారా యావత్ తెలంగాణలో సమాచారం సేకరించి అసమానతలు తొలగించి అన్ని రకాలుగా న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నామని అన్నారు. కుల గణన సర్వేకి ప్రజలు సహకరిం చాలని,బ్యాంకు డిటైల్స్ అడగడం లేదు అని,ఆప్షనల్‌గా ఆధార్ అడుగుతున్నారు అని,ప్రజల స్థితిగతులు తెలవడానికిప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది, ఎలాంటి అనుమానాలు అవసరం లేదు అని అన్నారు.సమాచార సేకరణ కు వస్తున్న ఎన్యుమరేటర్స్‌కి ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు.రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రజలు ప్రభావితం కావద్దని,తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన,మీ ఆకాంక్షలకు అనుగుణంగా వచ్చింది అని,భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు పోతున్నామని అన్నారు.

# వైద్యరంగంలో ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

వైద్య విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్





వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు వైద్య విద్యార్థులు శ్రీకారం చుట్టాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మెడికల్ కళాశాలలో జరిగిన వైట్ కోట్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వైద్య విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ వైద్యవృత్తిలో కొనసాగుతూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. వైద్యులు ధరించే తెల్ల కోటు సేవా గుణం, నిబద్ధతకు ప్రతీక అని, తెల్లటి కోటు కృషి, అంకితభావం,అభిరుచిని సూచిస్తుందన్నారు.వృత్తి నైపుణ్యం, నైతికత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధత సూచిస్తుందన్నారు. తెల్లటి కోటు చూడడానికి సాదాసీదాగా కనపించినప్పటికీ అది కలిగి ఉన్న జ్ఞానం వెలకట్టలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ తెల్లకోటు వేడుక వైద్య విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయ ఘట్టమని పేర్కొన్నారు. తెల్లకోటు వేడుకలు జరుపుకోవడం వైద్య కళాశాలల్లోనే కాకుండా ఆరోగ్య సంబంధ రంగాల్లో ఆనవాయితీగా మారిందన్నారు. తెల్లకోటు వేడుకల సంప్రదాయాన్ని తొలుత 1993లో కొలంబియా విశ్వవిద్యాలయంలో డాక్టర్ అర్నాల్డ్ పి గోల్డ్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వైద్య విద్యార్థులు డాక్టర్లుగా రాణించాలని, రోగులకు అందించే సేవలతో వైద్యనారాయణులవ్వాలన్నారు.



# కంటికి దగ్గర..కాలికి దూరం..

- కరీంనగర్ కనుచూపు మేరల్లోనే ఉన్నా 40 కిలో కిలోమీటర్ల ప్రయాణం
- అరిగోస పడుతున్నాం.. మా గోడు పట్టించుకోండి

మానేరు వాగుపై మైలారం మైసమ్మ గుట్ట నుండి కరీంనగర్ కి బ్రిడ్జి నిర్మించాలని కలెక్టరేట్ ముందు బ్రిడ్జి జేఏసీ నేతల నిరసన దీక్ష

ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి, కరీంనగర్

మైలారం మైసమ్మ గుట్ట నుండి మానేరు డ్యామ్ మీదుగా కరీంనగర్ వరకు బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి జేఏసీ నేతలు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గన్నేరువరం మండలంలోని పలు గ్రామాలకు జిల్లా కేంద్రం కరీంనగర్ కనుచూపు మేరల్లోనే ఉంటుందని, కానీ మధ్యలో మానేరు డ్యామ్ ఉండడం వల్ల చుట్టూ 40 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని దీంతో అపత్కాలంలో అరిగోస పడాల్సి వస్తుందని, అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం కరీంనగర్ వెళ్లే ప్రజలు దూర ప్రయాణం చేయాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారని సంపతి ఉదయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మానేరు డ్యామ్ పై బ్రిడ్జి నిర్మించి తమ వెతలు తీర్చాలని కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, తమ పోరాటంతోనే ప్రజాప్రతినిధులు డ్యామ్ పై బ్రిడ్జి నిర్మిస్తామని మాట ఇచ్చారని,బ్రిడ్జి నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం పునరాలోచన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురంశెట్టి బాలయ్య, జక్కన్న పెల్లి గణేష్ , గంప వెంకన్న, గువ్వ వీరయ్య, సత్తయ్య, సంపత్, గుడి చైర్మన్ పరశురాములు, భామండ్ల రవీందర్, తోట కోటేశ్వర్, జేరిపోతుల మహేందర్, సతీష్, లక్ష్మణ్,పులి శ్రీనివాస్, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లి పీడిత ప్రజల ధిక్కార స్వరం

అత్యున్నత చదువులు చదివినా, అభాగ్యుల కోసం కొట్లాడిన వీర వనిత

రంగవల్లి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న నేతలు

రంగవల్లి విజ్ఞాన కేంద్రం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ






రంగవల్లి జ్ఞాపకార్థం వేములవాడ పట్టణంలోని నంది కమాన్ వద్ద నిర్మించిన రంగవల్లి విజ్ఞాన కేంద్రం ను, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పలువురు రచయితలు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క ,ఇతర ప్రముఖులతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభం చేశారు..రంగవల్లి నిజం కాలం నుండి పోరాటం చేసిన గొప్ప మహిళ అని.. రంగవల్లి పెరు మీద ఒక విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనియమని అన్నారు. రంగవల్లి విజ్ఞాన కేంద్రంను ఉపయోగించుకోవాలని,దొరల పాలనకి వ్యతిరేఖంగా పోరాటం చేసిన వీర వనిత రగవల్లి అని అన్నారు. పేద ప్రజల కోసం భూస్వాములకు,,దొరలకు వ్యతిరేకంగా అనేక పోరాటలు చేసారన్నారు..సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేఖంగా పోరాటం చేస్తూ, అదివాసి బిడ్డలకు అండగా నిలబడ్డారు. రంగవల్లి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలలో పని చేశారు.ప్రగతి శీల సంఘంలో, విప్లవ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజల కోసం అనేక పోరాటం చేసి గొప్ప వ్యక్తిపార్టీలు వేరైనా భావాలు వేరైనా అందరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసా రని రంగవల్లి పోరాట జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# కళ్యాణ లక్ష్మీ,సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

- నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ
- సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి





బెజ్జంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిది,కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ లబ్ధిదారులకు మంజూరు అయిన చెక్కులను మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎం సహాయనిది నిరుపేదలకు వరం అని,పెల్లి చేసుకున్న పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్‌ల ద్వారా లబ్ది చేకూరుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్ వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా రాంసాగర్ గ్రామపంచాయతీ ఏర్పడ్డగా భవన నిర్మాణానికి భూమి పూజ చేసి,ముత్తన్నపేట గ్రామంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు తమ పత్తి ని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని తెలిపారు

.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఏఎంసి చైర్మన్ పులి క్రిష్ణ,మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు బండిపెల్లి రాజు,మచ్చ కుమార్,నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, అయి లేని శ్రీనివాస్ రెడ్డి,అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, రావుల నర్సయ్య, కర్రావుల శంకర్, జెల్ల ప్రభాకర్ యాదవ్,బైర సంతోష్,రొడ్డ మల్లేశం, బోనగం రమేష్ గౌడ్, నాగమల్లేశం, రామారావు, మిట్టపెల్లి చెన్నారెడ్డి,కుంట హరికృష్ణ,బండోజు సత్యం,గాజే శ్రీనివాస్,సోనవేణి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

- ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందన
- మాన్యువల్ ట్రై సైకిల్ అందజేత
- జిల్లా పాలనాధికారికి దివ్యాంగురాలు కృతజ్ఞతలు
- ప్రజావాణిలో 123 దరఖాస్తుల స్వీకరణ





ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 45,రెవెన్యూ శాఖకు 34, సిరిసిల్ల మున్సిపల్ కు 5,ఉపాధి కల్పన శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, సెస్ కార్యాలయం, తంగళ్లపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి నాలుగు చొప్పున, ముస్తాబాద్, గంభీరావుపేట ఎంపీడీఓ కార్యాలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, డీఆర్డీఓ, జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి రెండు చొప్పున, కోనరావుపేట, వేములవాడ ఎంపీడీఓ కార్యాలయాలు, బీఎస్ఎన్ఎల్, డీపీఆర్ఓ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, డీపీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్పీ ఆఫీస్, హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, డీ సీ ఎస్ ఓ, డీఎం డబ్ల్యూఓకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. నడవలేక ఇబ్బంది పడుతున్న ఓ దివ్యాంగురాలి సమస్యపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణం స్పందించారు. ఆమెకు మాన్యువల్ ట్రై సైకిల్ అందజేసి ఆమె ఇబ్బందిని దూరం చేశారు.

వేములవాడ పట్టణానికి చెందిన ముక్తి కాంత సరోజన చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చారు. తన దరఖాస్తును కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి మాన్యువల్ ట్రైసైకిల్ అందజే యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించగా,ఆయన సరో జనకు ట్రై సైకిల్ అందజేశారు. తన సమస్యను సత్వరమే పరిష్కరించి మాన్యువల్ ట్రై సైకిల్ అందజేసిన కలెక్టర్‌కు దివ్యాంగురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత త్వరగా సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో నమిలి గుండు పెల్లి బస్టాండ్

ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ రూరల్



నమిలి గుండుపెల్లి ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్ దెబ్బతిని పెచ్చులు ఊడి ప్రయాణికులపై పడుతున్నాయి. అయినా పట్టించుకునేవారే లేరని ప్రయాణికులు వాపోతున్నారు. బస్సుల కోసం బస్టాండ్లో నిరీక్షించే సమయంలో ఏమి ప్రమాదం జరుగుతోందోనని ప్రయాణికులు బయపడుతున్నారు. పలువుర అటు వైపు కూడా వెళ్లడం లేదని, అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కోరుతున్నారు.



# రాజన్న ఆలయంలో అభిషేకముల నిలుపివేత

ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ

తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయము నందు కార్తీకమాసం సందర్భముగా శ్రీస్వామివారిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తున్నారు. ఈనెల 13 నుండి 15 వరకు పర్వదినముల సందర్భముగా దేవస్థానము నందు ప్రత్యేక పూజలు ఉన్నందున గర్భాలయంలో భక్తులచే నిర్వహించు అభిషేకములు నిలుపుదల చేస్తున్నట్టు ఆలయ అదికారులు పేర్కొన్నారు. అన్నపూజలు యధావిధిగా జరుపబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలుండొద్దు

- అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి
- ఏఎంసీ చైర్మన్ తలారి రాణి-నర్సింలులి

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండలం గూడెం కొండాపూర్ నామాపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ తలారి రాణి-నర్సింలు,వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, డైరెక్టర్లు కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు కేంద్రాలలో వసతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సెంటర్లలో బ్యాగ్స్ వెహికల్ ట్రాన్స్పోర్ట్ అన్ని వసతులు కల్పిస్తుందని రైతులంతా ధాన్యం మ్యాచర్ రాగానే సీరియల్ ప్రకారం కాంటాలు పెట్టుకోవాలని సన్న రకం ధాన్యంకు ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందని సెంటర్లలో సమస్య వస్తే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని రైతులకు సెంటర్ నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ తలారి రాణి-నర్సింలు,వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, డైరెక్టర్‌లు క్యారం రాజు, బొప్పా శంకర్,కార్యదర్శి హరినాథ్, కాంగ్రెస్ నాయకులు గాంత రాజు,దేవి రెడ్డి, గన్నె భాను,దీకొండ దశరథం, ఏఎంసి సిబ్బంది నర్సింలు, కాంగ్రెస్ నాయకులు విష్ణు,వెంకటరమణ, తాటిపెల్లి బాబు, రమేష్, కార్యకర్తలు సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



- క్రీడల్లో గురుకులాల ఖ్యాతిని చాటాలి
- జోనల్ స్థాయి గురుకులాల స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

# లక్ష్య సాధనలో ప్రేరణే కీలకం

ప్రజాభూమి ప్రతినిధి,మానకొండూర్



నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థులు తమ ప్రయత్నాలను నిరంతరం నిరాటంకంగా కొనసాగించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూర్ మండలం దేవంపల్లి గురుకుల ఆశ్రమ పాఠశాలలో 10వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ను ఆయన ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాజ్యోతిని వెలిగించిన అనంతరం ఎమ్మెల్యే విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే చదువుల్లోనే కాకుండా తమకు ఆసక్తిగల క్రీడల పట్ల లక్ష్యాలను ముందుగానే నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. లక్ష్యాల సాధనలో ప్రేరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,అందులో భాగంగానే గురుకుల పాఠశాలల్లో క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను 20 జోన్లుగా విభజించి బాలబాలికలకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు. జోన్ లెవల్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు.

చదువుల్లోనే కాకుండా క్రీడల్లో రాణిస్తూ గురుకుల ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు. ఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ సంయుక్త కార్యదర్శి అనంత లక్ష్మి, దేవంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



# అపోహలొద్దు సర్వేలో వివరాలివ్వండి

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రక్రియ ప్రారంభమైంది. గ్రామంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు అడిగి రాసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి-నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే లో గ్రామ ప్రజలందరూ పాల్గొని వారి వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీ వివరాలు గోప్యంగా ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేలో మన కుటుంబ ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ పరిస్థితులు సర్వే అధికారులకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అందరికీ సమన్యా యం,సమాన వనరుల పంపిణీ కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో ముందుకు వెళ్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సూపర్వైజర్ ఎల్లారెడ్డి,పోతుగల్ గ్రామపంచాయతీ సెక్రటరీ,ఎండి జాఫర్,ఎన్యుమరెటర్స్ బొబ్బిలి రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేసు చంద్రమౌళి,మామిండ్ల ఆంజనేయులు, పాల్గొన్నారు.

# జగపతిరావు విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



- మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల పేరు పెట్టాలి
- సాధన సమితి నేతల డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నేత వెలిచాల జగపతిరావు విగ్రహ ఏర్పాటుతో పాటు మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహా నాయకుడి పేరు ప్రభుత్వం పెట్టాలని కృషి చేసేందుకు గానూ ఆయన అభిమానులు అంతా కలిసి ఒక సాధన సమితిని సోమవా రం ఏర్పాటు చేసుకున్నారు. కరీంనగర్ పరిధిలో జగపతి రావు విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వీరంతా ఇటీవల మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి వినతి పత్రం అందజేశారు. అలాగే కరీంనగర్ ఉజ్వల పార్కు కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం కరీంనగర్‌లో జగపతిరావు అభిమానులంతా సమావేశమై వెలిచాల జగపతిరావు విగ్రహ ఏర్పాటు, మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల పేరు పెట్టేలా ప్రభుత్వం కృషి చేసేలా ఓ సాధన సమితిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సాధన సమితికి కన్వీనర్‌గా సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్‌గా గండి రాజే శ్వర్, అడ్వైజర్లుగా దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్‌గా చిందం శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధికి జగపతిరావు ఎనలేని కృషి చేశారని తెలిపారు. కరీంనగర్ రూపురేఖలే మార్చిన మహానీయుడు జగపతి రావు అని పేర్కొన్నారు. పేదల బంధువుగా వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడిన గొప్ప నేత వెలిచాల చెప్పారు. ఆ మహానీయుడికి జ్ఞాపకంగా విగ్రహం ఏర్పా టుకు స్థలంతో పాటు ఉజ్వల పార్కు, మానేరు రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు గారికి, కరీంనగర్ ఎంపీ కరీంనగర్ ఎమ్మెల్యే మేయర్ కరీ ంనగర్ కార్పొరేటర్లు అందరికీ వినతి పత్రాలు అందించి విన్నవిస్తామని సాధన సమితి ప్రతినిధులు నిర్ణయించారు.

# నాన్న.. నీ యాదిలో

చనిపోయిన తండ్రిపై మమకారంతో విగ్రహం ఏర్పాటు చేసుకున్న కుమారుడు..

ప్రధాన రహదారి పక్కన 3లక్షల రూపాయలతో విగ్రహం ఏర్పాటు..

ఊరంతా పిలిచి భోజనాలు..

ఆదర్శంగా నిలుస్తున్న ఎనగందుల అజయ్..



**తమను విడిచి కానరాని లోకాలకు వెళ్లిన తండ్రి జ్ఞాపకార్థం గుడిని నిర్మించాడు తనయుడు.కనిపెంచిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్న నేటి సమాజంలో ఇలాంటి కొడుకు, కుటుంబం ఉండటం చాలా అరుదు.అనారోగ్యంతో మృతి చెందిన తండ్రికి గుర్తుగా విగ్రహం తయారు చేయించిఓ గుడి కట్టి పూజలు చేసేందుకు సిద్ధమయ్యారు ఆ కుటుంబ సభ్యులు.**

ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:


లోకాన్ని విడిచి వెళ్ళిన తండ్రిపై మమకారంతో ఆయన ఎప్పుడూ కళ్ళముందే కదలాడే విధంగా కుమారుడు చనిపోయిన తండ్రిని గుర్తు చేసుకుంటూ విగ్రహాన్ని తయారు చేయించుకొని తన వ్యవసాయ పొలం వద్ద ప్రధాన రహదారి పక్కన నిర్మించుకోవడం అందర్నీ ఆకర్షిస్తోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల అజయ్- శ్రీవాణి, కూతురు అనుష-శ్రీకాంత్,భార్య స్వరూపలు ఎనగందుల అశోక్(45) జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసి స్లాబ్ వేసి అందులో విగ్రహాన్ని ఏర్పాటు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించి,అక్కడ అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. తన తండ్రి అశోక్ సజీవంగా నిల్చున్నరానే విధంగా సహజత్వం ఉట్టిపడేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ప్రతిరోజు విగ్రహంలో తన తండ్రిని చూసుకుంటానని, తన తండ్రి విగ్రహం పొలం ముందు ఉండటం వలన తమ పంటకు ఒక రక్షకుడిలా,తమతో ఆయన ఆత్మ సజీవంగా ఉన్నట్టు అనుభూతి కలుగుతుందని కుమారుడు అజెయ్ తెలిపారు. వాహనదారులు, గ్రామస్తులు విగ్రహాన్ని ఆసక్తిగా చూస్తున్నారన్నారు. తల్లిదండ్రులను రోడ్లపై వదిలేస్తున్న బిడ్డలు ఉన్న ఈ రోజుల్లో, తండ్రి చనిపోయిన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అందరిని ఆలోచింప చేస్తోంది. తండ్రి కుమారుడి ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈ విగ్రహం నిలుస్తోంది.

# స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

సిరిసిల్ల ప్రతినిధి, ప్రజాభూమి

సిరిసిల్ల జిల్లా రగుడు గ్రామంలో సోమవారం స్వరాజ్ ట్రాక్టర్ నూతన షోరూమ్ ను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ యజమాని ఊట్కూరి వెంకట రమణారెడ్డి, ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్, ఆకుల సత్యం, భాస్కర్, స్వామి, పుష్పలత, చల్లా నారాయణ, మాధవరెడ్డి తోపాటు స్వరాజ్ ట్రాక్టర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాభూమి





# 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక

**అవకాశాల కల్పనతో సంపద సృష్టి: సీఎం చంద్రబాబు .. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047పై పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం**

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రానున్న రోజుల్లో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు అమలు చేసి ఫలితాలు సాధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అవకాశాల కల్పనతో సంపద సృష్టి సాధ్యం అవుతుందని....తద్వారా వచ్చిన సంపదను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చని సీఎం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13.5 శాతం వృద్ధి రేటు సాధించామని...నేడు 15 శాతం వృద్ధి రేటు సాధిస్తామని సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. దీనికి అసవరమైన ప్రణాళికలు, పాలసీలను ప్రభుత్వం అమలు చేస్తుందని సీఎం తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సచివాలయంలో పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. విజన్ 2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై పారిశ్రామిక దిగ్గజాలతో ముఖ్యమంత్రి మేధోమథనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విజన్ 2047పై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ గా సిఎం చంద్రబాబు, కో చైర్మన్ గా టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ ఉన్నారు. సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, సీఐఐ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు హాజరయ్యారు. విజన్ 2047పై ప్రభుత్వ ఆలోచనలు, పాలసీలను చంద్రబాబు వారితో పంచుకున్నారు. వివిధ రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉత్తమ పాలసీలపై తన ఆలోచనలు, అనుభవాలు చెప్పారు. “ఇప్పుడు టెక్నాలజీ మరింత అడ్వాన్స్ గా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయి. ఏపీలో సహజ వనరులు, మానవ వనరులు, మౌళిక సదుపాయాలు, హైవేలు, ఎయిర్ పోర్టులు ఉన్నాయి. కొత్త ఆవిష్కరణలకు, కొత్త ఆలోచనలకు మేం వేదికగా ఉండాలి అనుకుంటున్నాం. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడాం....ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం” అని సీఎం అన్నారు.

నాడు ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో పని చేశామని....నేడు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుడులుకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని...వీటికి తోడు బెస్ట్ పాలసీలు కూడా ప్రకటించామని సీఎం తెలిపారు. వీటి ద్వారా పారిశ్రామిక రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖరన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.ఎం రావు, ఎల్ అండ్ టీ చైర్మన్ ఎస్.ఎన సుబ్రహ్మణ్యన్, టీవీఎస్ కంపెనీ చైర్మన్ వేణు శ్రీనివాసన్, అపోలో ప్రతినిధి ప్రీతారెడ్డి, పిరమల్ గ్రూప్ చైర్మన్ అజయ్ పిరమల్, రెడ్డీ ల్యాబరేటరీస్ చైర్మన్ సతీష్ రెడ్డితో పాటు పలు ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైన్స్ టీచర్ వేధింపులు తాళలేక ప్రిన్సిపాల్ ఆందోళన

### పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, ఉపాధ్యాయుల ఆందోళన

### సర్దిచెప్పిన విద్యాధికారి జ్ఞానేశ్వర్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రాజేంద్రనగర్ బుద్వేల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న సైన్స్ టీచర్ వేధింపులకు తాళలేక పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల ఆవరణలో సోమవారం ఆందోళనకు దిగింది. ఆమెకు మద్దతుగా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ మండల విద్యాధికారి, రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రిన్సిపాల్ నచ్చచెప్పి ఆందోళనను విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి మాట్లాడుతూ... సైన్స్ టీచర్‌గా పని చేస్తున్న వేణుగోపాల్ రావు విద్యార్థినీలను స్పెషల్ క్లాస్ పేరిట అసభ్యకరంగా మాట్లాడుతూ వేధిస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయమై తాను అడిగినా దురుసుగా ఏకవచనంతో మాట్లాడుతూ వేధింపులకు దిగుతున్నాడని ఆరోపించారు. తోటి ఉపాధ్యాయులపై సైతం దురుసుగా ప్రవరిస్తున్నాడని తాను ఏం పని చెప్పినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాడన్నారు. ఇష్టానుసారం పాఠశాలకు వస్తుండటంతో తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. కేవలం విద్యార్థినీలకు మాత్రమే స్పెషల్ క్లాస్ తీసుకుంటూ వేధిస్తున్నాడన్నారు. గతంలో స్పెషల్ క్లాస్ పేరిట విద్యార్థినీలతో ద్వంద అర్థాలతో మాట్లాడుతున్న విషయం తన దృష్టికి రావడంతో నిలదీశానన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ సైతం చేశారన్నారు. గత వారం రోజులుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వీడియోలు తీస్తూ వాట్సాఫ్ గ్రూపుల్లో పోస్టు చేస్తున్నారని... ఏది మాట్లాడినా ఏకవచనంతో దురుసుగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. సోమవారం విద్యార్థులు వ్రాసిన పరీక్ష పేపర్ల విషయమై అడిగితే దురుసుగా మాట్లాడటంతో తాను భరించలేక ఆందోళన దిగినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పాఠశాల ఆవరణలోకి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రావడంతో ముందు జాగ్రత్తగా ఉపాధ్యాయుడు వేణుగోపాల్ రావును స్టేషన్‌కు తరలించారు.

వికలాంగుడైన ఉపాధ్యాయుడు వేణుగోపాల్ రావుపై విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు ఏఈవోకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ జిల్లా విద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు 'సైబర్ వ్యూ' ఆసక్తి

**హైదరాబాద్, నవంబర్ 11 (స్పందన ప్రధాన ప్రతినిధి) :**

టెక్నాలజి హబ్‌ల నిర్మాణం, నూతన పరిశోధనలకు అనువైన వాతావరణం కల్పించడంలో విశేష అనుభవం ఉన్న సైబర్ వ్యూ అనే మలేషియన్ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చింది. ప్రస్థుతం మలేషియా పర్యటనలో ఉన్న ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నాడు కౌలాంలంపూర్ లో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పట్ల చర్చలు జరిపారు. సమావేశంలో తెలుగు మూలాలున్న సెలంగోర్ ప్రావిన్స్ డిప్యూటీ ప్రెసిడెంట్ గణబతిరావు వీరమన్, హైదరాబాద్ కు చెందిన టీ కన్సల్ట్ సంస్థ చైర్మన్ సందీప్ మక్తల పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన సాంకేతిక పురోగతులు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను స్వయంగా చూసేందుకు గణబతిరావును తెలంగాణకు ఆహ్వానించినట్లు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. మలేషియాలో విద్యార్థులకు స్కిల్ డెవలెప్మెంట్ లో శిక్షణ ఇచ్చేందుకు సెలంగోర్ ప్రావిన్స్ ప్రభుత్వ ప్రతినిధులకు టీ కన్సల్ట్ సంస్థ మధ్య అంగీకారం కుదిరింది.

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

రాజ్ డైరెక్టర్గా శ్రీజన, ఆయుష్ డైరెక్టర్గా చిట్టెం లక్ష్మి, ఆరోగ్యశ్రీ సీఈవోగా శివశంకర్, ఇంటర్మీడియట్ డైరెక్టర్గా కృష్ణ ఆదిత్య, లేబర్ కమిషనర్గా సంజయ్ కుమార్, జీఏడీ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్గా హరికిరణ్లను బదిలీ చేశారు.

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పడిన తరువాత చంద్రబాబు టీటీడీ చైర్మన్ తో భేటీ అయ్యారు. అనంతరం సచివాలయంలోని దేవాదాయాశాఖ మంత్రి ఆనం రామ్నారాయణను టీటీడీ చైర్మన్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు బీ. ఆర్. నాయుడు చంద్రబాబుకు, అనం రామనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

### డిప్యూటీ సీఎం పవన్ ను కలిసిన టీటీడీ చైర్మన్.

సోమవారం సాయంత్రం మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ తో టీటీడీ చైర్మన్ నాయుడు భేటీ అయ్యారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో తన శక్తీ సామర్థ్యాలను ఆ దేవదేవుని సేవలో ద్వారా అందిస్తానని స్పష్టం చేశారు. టీటీడీ నూతన చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బీఆర్. నాయుడు సరికొత్త విడానానికి నాంది పలికారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ అంటేనే హెూదాకు నిదర్శనంగా గతంలో కొందరు చైర్మన్లు వ్యవహరించారు. కొందరు ఆడంబరాలకు పోయి తితిదే అందించే ప్రివిలైజేస్ ను అడ్డదిడ్డంగా వినియోగించుకునేవారు. అయితే ఇటీవల తి తి దే ధర్మకర్తల మండలి చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన బి ఆర్ నాయుడు తి తి దే అందించే వాహనాలు వసతి సదుపాయాలను సున్నితంగా పక్కన పెట్టారు. ప్రమాణ స్వీకారం కోసం తిరుమలకు వచ్చిన ఆయన తిరుమలలో ఉన్నన్ని రోజులుతన సొంత వాహనాలను వినియోగించడంతో పాటు సహచరులు బంధువులు ఉన్న వసతి గదుల అద్దెలు భోజనం ఖర్చులను స్వయంగా తానే భరించారు. ఇకపై తాను కొన్ని కట్టుబాట్లను పెట్టుకొని.. ఆ ప్రకారంగా స్వామివారి సేవలో.. ప్రజలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దగ్గర చేస్తానని హామీ ఇచ్చారు.

## మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

క్యాంప్ ఆఫీసులో మంత్రి సురేఖకు ఉపేంద్రశర్మ ఆహ్వానపత్రికను అందించారు. కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సామూహిక కార్తికమాస దీపోత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, విశేష పూజల వివరాలను మంత్రి సురేఖ ప్రధానార్చకుడిని అడిగి తెలుసుకున్నారు.





## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీపతి

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు భూట్ల శ్రీపతిని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ తెలిపారు. బెజ్జంకి గ్రామానికి చెందిన బూట్ల శ్రీపతిని నియమించడం పట్ల బెజ్జంకి పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు బూట్ల సూర్యప్రకాష్, వడ్డేపల్లి మల్లేశం, కొండ మల్లేశం, ద్యావనపల్లి శ్రీనివాస్, వెల్ది సత్యం, నర్మదా రవి, కొక్కుల పండరి, కొండ ప్రసాద్, గుంటుక గౌరీ శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. భూట్ల శ్రీపతి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన తోటి కుల భాందవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేతన్నలపై కేటీఆర్ ది దొంగ ప్రేమ

### అధికారంలో ఉన్నప్పుడు నేతన్నలకు ఏమిచ్చారు?

### కేటీఆర్ పై కేకే మహేందర్ రెడ్డి ఫైర్

**ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్**



నేతన్నలపై కేటీఆర్ ది దొంగ ప్రేమ అని అధికారంలో ఉన్నప్పుడు నేతన్నల సంక్షేమానికి ఏం చేశారని కేకే మహేందర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సిరిసిల్ల జిల్లాలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ చీరల పేరుతో సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మ గౌరవాన్ని దోచుకుంది నిజం కాదా కేటీఆర్ అని,పదేళ్లు అధికారంలో ఉండి అడ్డగోలుగా హామీలతో ప్రజల్ని మభ్యపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు.అధికారంలో ఉ న్నప్పుడు ఏ ఒక్క కుటుంబాన్ని పరామర్శించడానికి రాలేదని,ఇప్పుడు వచ్చి ముసలి కన్నీరు కార్చడం సరికాదన్నారు.తమ తమ రాజకీయాల లబ్ధి కోసం, రాజకీయ అవసరాల కోసం ఈ ప్రాంతంలో అనాలోచితమైన ఆలోచనల వల్ల దూరదృష్టిని కోల్పోయి కొన్ని పథకాలు చేపట్టారని,దాని ఫలితంగానే సిరిసిల్ల నేతన్నలను సమస్యల వలయంలోకి గత ప్రభుత్వం నెట్టింది అన్నారు. బతుకమ్మ చీరల పేరిట నేతన్నల బతుకులు వెనక్కి నెట్టివేయబడ్డాయి అన్నారు. బతుకమ్మ చీరల పేరిట 275 కోట్ల నుండి 300 కోట్ల వరకు బకాయి పెట్టి నేతన్నల బతుకులు ఆగం చేసింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు.అధికారంలో ఉ న్నప్పుడు ఒకలా, లేనప్పుడు ఒకలా ఊసరవెల్లిలా మాట్లాడడం సరికాదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుతుందని,బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఎక్కువమంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. పిడుగుపాటు వల్ల చనిపోయిన వారికి కూడా ఎక్స్రేసియా ఇచ్చామని,బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు ఎక్స్రేషియా ఇచ్చిన దాఖలా లేవని,ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తూ రాజకీయ లబ్ధి కోసం శవాలపై పేలాలు ఏరుకునే మాదిరిగా ఆగమాగంగా వస్తున్నారని ఆ తెలివి గత పది సంవత్సరాల్లో ప్రభుత్వ పాలనలో ఏమైందని ప్రశ్నించారు.ఇప్పటికైనా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చిల్లర రాజకీయాలు చేయకుండా సమస్యను సమస్యగా పరిష్కరించే విధానాన్ని నేర్చుకోండి అని అన్నారు.



## ఎమ్మెల్యేపై అభిమానం చాటిన గురుకుల విద్యార్థులు

**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ లోని జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. తిమ్మాపూర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని ఎమ్మెల్యే తీర్చడమే వారి అభిమానానికి కారణం. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పించడంతో ఎమ్మెల్యే సర్ అనే ఆంగ్ల అక్షరాల మాదిరిగా విద్యార్థులు ఏకరూపు దుస్తువులతో కూర్చొని తమ అభిమానాన్ని అక్షరాల రూపంలో చాటుకున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ గురుకుల పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. తొలిసారిగా పాఠశాలను సందర్శించినప్పుడు దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటిని తీర్చారు. పాఠశాల ఆవరణలో పాడుబడ్డ బావిని పూడ్చివేయించారు. పాఠశాల ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు,ముళ్ల చెట్లను తొలగించారు. మొరం పోయించి రోడ్డు బాగు చేయించారు. పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఇటీవల గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపడంతో పాటు పాఠశాలకు అదనపు వసతులు సమకూర్చారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# మారుతీ సుజుకీ డిజైర్ విడుదల

మారుతీ సుజుకీ కొత్త డిజైర్‌ను లాంచ్ చేసింది. దీని ధర రూ.6.79 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ సరికొత్త డిజైర్ 2024ను లాంచ్ చేసింది. డిజైన్‌తో పాటు ఫీచర్లు, ఇంజిన్‌లోనూ పలు మార్పులతో నాలుగోతరం డిజైర్‌ను తీసుకొచ్చింది. దీని ధర రూ.6.79 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇటీవలే గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ కూడా పొందింది. ఈ రేటింగ్ అందుకున్న తొలి మారుతీ కారు కూడా ఇదే కావడం గమనార్హం. ఇప్పటికే ఈ కారుకు సంబంధించిన బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఇంతకీ కొత్త డిజైర్ విశేషాలు చూసేద్దామా..

కొత్త డిజైర్‌లో స్లీక్ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్స్‌ను ఇచ్చారు. డీఆర్‌ఎల్, టర్న్ ఇండికేటర్ల ఇంటిగ్రేషన్‌తో వస్తున్నాయి. ఫాగ్ లైట్స్‌ను కూడా సరికొత్త డిజైన్‌లో తీసుకొచ్చారు. డైమండ్ కట్ అలాయ్ వీల్స్, వై ఆకారంలో ఎల్‌ఈడీతో కూడిన టెయిల్ ల్యాంప్‌ను ఆధునిక లుక్‌లో తీసుకొచ్చారు. ఇక ఇంటీరియర్ పరంగా చూసుకుంటే.. 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ ఇచ్చారు. ఇది యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు సపోర్ట్ చేస్తుంది. ఆర్కామిస్ సౌండ్ సిస్టమ్, ఆటో ఫోల్డింగ్ ఇందులో ఉన్నాయి. క్రూయిజ్ కంట్రోల్, రియర్ డీఫాగర్, టైప్-సి ఛార్జింగ్ పోర్ట్స్ ఇచ్చారు. ఫ్యాక్టరీ ఫిటెడ్ సన్‌రూఫ్, క్రూయిజ్ కంట్రోల్, రియర్ ఏసీ వెంట్స్ వంటి ఫీచర్లను తొలిసారిగా డిజైర్‌లో ఇచ్చారు. హై ఎండ్ మోడళ్లలో 360 డిగ్రీల కెమెరా కూడా ఇచ్చారు.

ఇక కొత్త డిజైర్ ఇంజిన్ విషయానికొస్తే.. ఇందులో మారుతీ జెడ్ సిరీస్ 1.2 లీటర్ త్రీ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఇచ్చారు. ఆ మధ్య విడుదల చేసిన లేటెస్ట్ స్విఫ్ట్‌లోనూ ఇదే ఇంజిన్ అమర్చారు. ఇది 82 హెచ్‌పీ పవర్‌ను 112 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్, సీఎన్‌జీ ఆప్షన్లతో వస్తున్న కొత్త డిజైర్.. 5 స్పీడ్ మాన్యువల్ లేదా 5 స్పీడ్ ఏఎంటీ గేర్‌బాక్స్ ఆప్షన్లతో



వస్తోంది. ఇక మైలేజీ విషయానికొస్తే మాన్యువల్ వేరియంట్‌లో లీటర్‌కు 24.79 కిలోమీటర్లు.. ఏఎంటీ వేరియంట్ లీటర్‌కు 25.71 కిలోమీటర్లు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ హోల్డ్ అసిస్ట్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, త్రీ పాయింట్ సీట్ బెల్ట్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. హోండా అమేజ్, హ్యుందాయ్ ఆరా, టాటా టిగోర్ వంటి కార్లకు కొత్త డిజైర్ గట్టి పోటీనివ్వనుంది.



## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. చివరికి ఫ్లాట్‌గా స్థిరపడ్డాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, నిరాశాజనక క్యూ2 ఫలితాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఐటీ, బ్యాంక్ స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ 80 వేలు, నిఫ్టీ 24,150 దిగువన ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 79,298.46 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,486.32) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి దాదాపు 900 పాయింట్లు పైకెగసిన సెన్సెక్స్.. 80,102.14 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 9.83 పాయింట్ల లాభంతో 79,496.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 6.90 పాయింట్ల నష్టంతో 24,141.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.39గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73 డాలర్ల వద్ద ట్రేడుతుండగా.. బంగారం ఔన్సు 2678 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## 21 వేలకు ఈపీఎఫ్ఓ వేతన పరిమితి

వేతన జీవులకు కేంద్రం త్వరలోనే గుడ్‌న్యూస్ చెప్పే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కింద ఉన్న ఉద్యోగుల గరిష్ఠ వేతన పరిమితి ని పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'ఎకనామిక్ టైమ్స్' కథనం రాసింది. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితి రూ. 15వేలు ఉండగా.. దాన్ని రూ.21వేలకు పెంచనున్నట్లు తెలుస్తోంది.



ఇక, దీంతో పాటు ఈపీఎఫ్ఓలో ఉద్యోగుల సంఖ్యను బట్టి కంపెనీల నమోదు తప్పనిసరిగా ఉంటుంది. ఇప్పుడు ఆ ఉద్యోగుల సంఖ్యపై పరిమితిని కూడా తగ్గించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం 20 అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు తప్పనిసరిగా ఈపీఎఫ్ఓలో చేరాల్సిఉండగా.. ఈ సంఖ్యను 10-15కు తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనను చిన్న-మధ్యతరహా పరిశ్రమలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. వేతన పరిమితిని పెంచడం వల్ల ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగంపైనా ఆ భారం పడుతుంది. దీనివల్ల ఉద్యోగులకు మాత్రం మేలు జరుగుతుంది. ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితి ని చివరిసారిగా 2014లో సవరించారు. అప్పట్లో రూ.6,500గా ఉన్న మొత్తాన్ని రూ.15వేలకు పెంచారు.

## స్విగ్గీ, జొమాటో దూకుడు..

ఫుడ్ డెలివరీ వేదికలైన స్విగ్గీ, జొమాటో కొత్తతరహా సేవలకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నాయి. త్వరలో వీటిని లాంచ్ చేయనున్నారు. ఫుడ్ డెలివరీ యాప్స్ అయిన స్విగ్గీ, జొమాటో కొత్తతరహా సేవలందించడంపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. తొలుత ఫుడ్ డెలివరీ వరకు మాత్రమే పరిమితమైన ఈ రెండు కంపెనీలు.. తర్వాత క్విక్ కామర్స్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. తాజాగా మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్లు 'ఎకనామిక్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది.

త్వరలో 'యెల్లో' పేరిట కొత్త సేవలను ప్రారంభించాలనుకుంటోందని తెలిసింది. లాయర్లు, థెరపిస్టులు, ఫిట్‌నెస్ ట్రైనర్లు, ఆస్ట్రాలజర్లు, డైటీషియన్లను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకొచ్చే ఆలోచన చేస్తోందని తెలిసింది. అయితే దీన్ని వేరే యాప్‌గా సేవలందించాలా? స్విగ్గీ యాప్‌లోనే అంతర్భాగంగా కొనసాగించాలా అన్నదానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని తెలిసింది. దీంతోపాటు 'ప్రీమియం కస్టమర్ల కోసం 'రేర్' పేరిట ఫార్ములా 1 రేస్, మ్యూజిక్ కాన్సర్ట్, ఆర్ట్ ఎగ్జిబిషన్లకు ప్రవేశం కల్పించాలనుకుంటోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు జొమాటో కూడా వాట్సప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ చేసుకొనే సదుపాయం తీసుకురావాలని అనుకుంటోందని తెలిసింది. ఫుడ్ ఆర్డర్ విషయంలో చాట్‌బాట్‌ల స్థానంలో మనుషులను వినియోగించాలన్నది జొమాటో ఆలోచన. దీంతో పాటు తన క్విక్ కామర్స్ వేదిక బ్లింకిట్ ద్వారా అర్బన్ కంపెనీ తరహాలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్ సేవలను చేర్చేందుకూ మరో వేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫుడ్, క్విక్ కామర్స్‌తో పాటు పేటీఎం నుంచి టికెటింగ్ బిజినెస్ కొనుగోలు ద్వారా ఇప్పటికే పలురకాల సేవల్లోకి జొమాటో ఎంట్రీ ఇచ్చింది.

### రెస్క్యూ పేరిట కొత్త సేవలు

తాజాగా జొమాటో ఫుడ్ రెస్క్యూ అనే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఎవరైనా వినియోగదారులు క్యాన్సిల్ చేసిన ఆర్డర్లను సమీపంలోని కస్టమర్లు డిస్కౌంట్‌కు కొనుగోలు చేసేందుకు ఈ ఫీచర్ అవకాశం కల్పిస్తుంది. జొమాటో సీఈఓ దీపిందర్ గోయెల్ ఈ విషయాన్ని వెల్లడించారు. దీనివల్ల తక్కువ ధరతోపాటు వాటిని నిమిషాల్లో అందుకోవచ్చని పేర్కొన్నారు. ఫుడ్ వేస్టేజీని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సేవలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో తన అభిప్రాయాలను పంచుకున్న వ్యక్తికి దీపిందర్ 'కలిసి పనిచేద్దామంటూ' ఆఫర్ కూడా ఇచ్చారు.



### చట్టాలకు కట్టుబడి ఉంటాం

దేశీయ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్విగ్గీ, జొమాటో పేర్కొన్నాయి. ఈ రెండు కంపెనీలు పోటీతత్వ చట్టాలను ఉల్లంఘించినట్లు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దర్యాప్తులో తేలిన నేపథ్యంలో ఇరు కంపెనీల నుంచి ఈ ప్రకటన వెలువడింది. కొన్ని రెస్టారెంట్‌లకు అనుకూలంగా ఈ సంస్థలు వ్యవహరిస్తున్నాయని, తమకు పోటీ ఎదురు కాకుండా చూసుకునేందుకు ఇలా చేస్తున్నాయని సీసీఐ నిర్ధరించింది. తక్కువ కమీషన్ మాత్రమే ఇచ్చేలా కొందరు భాగస్వాములతో జొమాటో 'ప్రత్యేక కాంట్రాక్టులు' కుదుర్చుకుంటోందని, తమ ప్లాట్‌ఫామ్‌పై ప్రత్యేకంగా నమోదైతే, వ్యాపార వృద్ధికి భరోసా ఉంటుందని స్విగ్గీ హామీలు ఇస్తున్నట్లు సీసీఐ దృష్టికి వచ్చింది.



## మరోసారి దిగొచ్చిన బంగారం

దేశవ్యాప్తంగా బంగారం ధరలు మరోసారి దిగివచ్చాయి. ఇప్పటికే పతాక స్థాయికి చేరుకున్న పసిడి రేట్లు మెల్లగా తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో కొనుగోలుదారులు నగల దుకాణాల వైపు చూసే సాహసం చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో ఈరోజు (నవంబర్ 11) 22 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) ధర రూ.550 తగ్గి రూ.72,200 లకు వచ్చింది. అలాగే 24 క్యారెట్ల బంగారం రూ.600 క్షీణించి రూ. 78,760 లకు తగ్గింది. బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలోనూ ఇదే స్థాయిలో ధరలు క్షీణించాయి.


మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలోనూ బంగారం ధరలు తగ్గుదలను నమోదు చేశాయి. 22 క్యారెట్ల బంగారం రూ.550 తగ్గి రూ.72,350 వద్దకు, 24 క్యారెట్ల బంగారం రూ.600 తగ్గి రూ.78,910 వద్దకు దిగొచ్చింది.

### పసిడి బాటలోనే వెండి

దేశంలో వెండి ధరలు కూడా నేడు తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో కేజీ వెండిపై రూ.1000 తగ్గి రూ.1,02,000 వద్దకు చేరింది.

## ఫ్రీగా జియో హాట్‌స్టార్ డొమైన్

తాము కొనుగోలు చేసిన జియో హాట్‌స్టార్ డొమైన్‌ను రిలయన్స్‌కు ఉచితంగా ఇచ్చేస్తామంటూ దుబాయ్‌కు చెందిన ఇద్దరు చిన్నారులు ఆఫర్ ఇచ్చారు. ఇటీవల తీవ్ర చర్చకు దారితీసిన జియో హాట్‌స్టార్ డొమైన్ వ్యవహారం మరో కొత్త మలుపు తీసుకుంది. ఈ డొమైన్‌ను తొలుత ఓ యాప్ డెవలపర్ తన పేరుతో రిజిస్టర్ చేసుకోగా.. తర్వాత అది యూఏఈకి చెందిన ఇద్దరు చిన్నారుల చేతికి వెళ్లిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ అన్నాచెల్లెళ్లు దీనిపై కీలక ప్రకటన చేశారు.




తాము కొనుగోలు చేసిన జియో హాట్‌స్టార్ డొమైన్‌ను రిలయన్స్‌కు ఉచితంగా ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో రాసుకొచ్చారు. "కొన్ని రోజుల క్రితం ఈ డొమైన్ ను మేం దిల్లీకి చెందిన ఓ యువ డెవలపర్ నుంచి కొనుగోలు చేశాం. ఆయన చదువుకు సాయపడాలనే ఉద్దేశంతోనే దీన్ని తీసుకున్నాం. ఆ తర్వాత ఈ డొమైన్ కొంటామంటూ మాకు చాలా మెయిల్స్ వచ్చాయి. అందులో కొన్ని నకిలీ ఆఫర్లూ ఉన్నాయి. కొంతమంది అయితే చాలా మొత్తంలో డబ్బు ఆఫర్ చేశారు. కానీ, మేం దీన్ని విక్రయించబోమని వాళ్లకు స్పష్టంగా చెప్పాం. కొన్ని వారాలుగా దీనిపై తీవ్ర చర్చ జరుగుతోంది. మాపై ఎన్నో వార్తలు వస్తున్నాయి. కానీ, మేం ఎలాంటి వివాదాస్పద ప్రచారం కోసం దీన్ని కొనుగోలు చేయలేదు. కేవలం అతడికి సాయం చేయాలనే అనుకున్నాం. అందుకే చాలా చర్చించి ఓ నిర్ణయానికి వచ్చాం. ఈ డొమైన్ రిలయన్స్ వాళ్ల వద్ద ఉంటేనే బాగుంటుంది. వారు కావాలనుకుంటే దీన్ని మేం ఉచితంగా ఇచ్చేస్తాం. ఈ నిర్ణయం వెనుక రిలయన్స్ నుంచి గానీ.. ఏ ఇతర న్యాయ బృందం నుంచి గానీ మాపై ఎలాంటి ఒత్తిడి లేదు. మా ఇష్టపూర్వకంగానే చెబుతున్నాం" అని ఆ చిన్నారులు పేర్కొన్నారు. అయితే, దీనిపై రిలయన్స్ ఇంకా స్పందించలేదు.

రిలయన్స్, వాల్ట్ డిస్నీ భారత వ్యాపారాల విలీనం నేపథ్యంలో జియోహాట్‌స్టార్ డొమైన్ ను దిల్లీకి చెందిన ఓ యాప్ డెవలపర్ కొనుగోలు చేశాడు. తాను కేంబ్రిడ్జ్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఫుల్ డిగ్రీ ప్రోగ్రామ్ చదవాలనుకుంటున్నానని, అందుకయ్యే ఖర్చును రిలయన్స్ భరిస్తే తాను డొమైన్ విక్రయిస్తానంటూ ముందుకొచ్చాడు. తనకు రూ.కోటి చెల్లించాలని జియో హాట్‌స్టార్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నాడు. ఈ అంశం నెట్టింట చర్చకు దారితీసింది. ఆ తర్వాత కొన్ని రోజులుగా సదరు వెబ్‌సైట్ నుంచి ఆ డెవలపర్ మాయమయ్యాడు. అతడి స్థానంలో దుబాయ్‌లో నివాసం ఉంటున్న ఇద్దరు చిన్నారులు కన్పించారు. జైనం, జీవికగా తమను పరిచయం చేసుకున్న ఆ చిన్నారులు కొన్ని వీడియోలను పోస్ట్ చేశారు.

## • నటితో 'కలర్ ఫొటో' దర్శకుడి నిశ్చితార్థం



'కలర్ ఫొటో' దర్శకుడు సందీప్ రాజ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆయన ఎంగేజ్‌మెంట్ సోమవారం జరిగింది. 'కలర్ ఫొటో' సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సందీప్ రాజ్ . ఆయన త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. నటి చాందినీ రావుతో సందీప్ రాజ్ నిశ్చితార్థం సోమవారం జరిగింది. సంబంధిత ఫొటో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నెటిజన్లు, చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సందీప్- చాందినికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## • వైభవంగా దర్శకుడు క్రిష్ వివాహం



దర్శకుడు క్రిష్ పెళ్లి చేసుకున్నారు. డాక్టర్ ప్రీతి చల్లాను ఆయన వివాహమాడారు . హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అతి కొద్దిమంది అతిథులు హాజరైనట్టు సమాచారం. వెడ్డింగ్ ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రీతి టీమ్.. వారికి శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. హైదరాబాద్‌కు చెందిన ప్రీతి గైనకాలజిస్ట్‌గా పని చేస్తున్నారు.


## కొత్త ప్రతిభకు.. 'దిల్ రాజు డ్రీమ్స్'

ఇండస్ట్రీలో కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 'దిల్ రాజు డ్రీమ్స్' నిర్మాణ సంస్థను ప్రారంభించినట్టు నిర్మాత దిల్ రాజు ప్రకటించారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని, సంబంధిత వివరాలు తెలిపారు . "నేను ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా. చిత్ర పరిశ్రమలోకి రావాలని చాలామంది కలలు కంటుంటారు.




తమని తాము నిరూపించుకునేందుకు సరైన ఫ్లాట్‌ఫామ్ ఉండదు. ఆ లోటును భర్తీ చేయాలనే ఆలోచనల్లోంచి వచ్చిందే 'దిల్ రాజు డ్రీమ్స్' . అందులో భాగంగా ప్రొడక్షన్, క్రియేటివ్.. ఇలా పలు టీమ్స్ సిద్ధం చేశాం. సంబంధిత వెబ్‌సైట్‌ను త్వరలోనే లాంచ్ చేస్తాం. స్టార్ హీరోలూ ఆ ఈవెంట్‌లో పాల్గొంటారు" అని తెలిపారు. "దర్శకులు నిర్మాతలు, హీరో హీరోయిన్లు.. ఎవరైనా ఆసక్తి ఉంటే మా టీమ్‌ని సంప్రదించొచ్చు. వెబ్‌సైట్ వేదికగా మాకు కథలు పంపిస్తే.. వాటిలో బెస్ట్ స్టోరీలను ఎంపిక చేస్తాం. ఆ కథలు వినేందుకు నేను వారానికి ఒక రోజు కేటాయిస్తా. నా పుట్టినరోజు (డిసెంబరు 18)గానీ, జనవరి 1న గానీ వెబ్‌సైట్ ప్రారంభిస్తాం. ఇప్పటికే ఇద్దరు ఎన్నారై నిర్మాతలు దిల్ రాజు డ్రీమ్స్‌తో రెండు ప్రాజెక్టులు చేస్తున్నారు. సంస్థలో పని చేసే వారందరికీ జీతాలు ఇస్తాం. కొత్త వాళ్లందరికీ ఇదొక మంచి వేదికవుతుందనుకుం టున్నా" "ఏడాదికి నాలుగైదు సినిమాలే చేయాలని నిర్ణయించుకున్నాం. కచ్చితంగా రెండు సినిమాలైనా హిట్ కొట్టగలిగే కథలను ఎంపిక చేయాలని టీమ్‌కు చెప్పా. ఎలాంటి రికమెండేషన్లు ఉండవు. రచయితలు ఎవరైనా వెబ్‌సైట్‌లోనే స్క్రిప్టు పోస్ట్ చేయాలి. తమని తాము నిరూపించుకున్న వారికి శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో సినిమాలు చేసే అవకాశం ఉంటుంది.

# హాట్ ఎయిర్ బెలూన్‌లో రెస్టారెంట్ ఫుడ్



రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వీడీ12 మూవీతో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల కేరళలో ఈ మూవీ షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్నారు. అంతేకాకుండా బాలీవుడ్‌లో ఓ ఆల్బమ్ సాంగ్‌లో వీడీ కనిపించనున్నారు. సాహిబా అనే సాంగ్ కోసం ప్రముఖ బాలీవుడ్ సింగర్ జస్లిన్ రాయల్‌తో కలిసి పని చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఇటీవల ముంబయిలో ప్రకటించారు. షూటింగ్‌కు కాస్త గ్యాప్ రావడంతో విజయ్ చిల్ అవుతున్నారు. అయితే తాజాగా ఆయన తన ఫేవరేట్ ఫుడ్ కేఎఫ్‌సీ చికెన్ తింటూ గాల్లో ఎంజాయ్ చేశారు. హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణిస్తూ గాల్లోనే ఫుడ్‌ను ఎంజాయ్ చేస్తోన్న ఫోటోలను విజయ్ దేవరకొండ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆకాశంలో విహరిస్తూ తనకు ఇష్టమైన కేఎఫ్‌సీ ఫుడ్ తింటూ కనిపించారు. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.



## సెన్సార్ పూర్తి చేసుకున్న మట్కా

మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం మట్కా. ఈ ఫుల్ యాక్షన్ సినిమాకు కరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ సరసన గుంటూరు కారం భామ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 14న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. కాగా.. చాలా రోజులుగా సరైన హిట్ లేక ఇబ్బంది పడుతున్న మెగాహీరో వరుణ్ తేజ్.. ఈ సినిమాపై బోలెడన్ని ఆశలన్ని పెట్టుకున్నాడు. 'మట్కా' అనే గేమ్ నేపథ్యంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో వరుణ్ తేజ్ మూడు విభిన్న గెటప్స్‌లో వరుణ్ కనిపించనున్నాడు. మట్కా రన్‌టైమ్ దాదాపు 2 గంటల 33 నిమిషాలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. టైటిల్స్‌తో కలిసి దాదాపు 2 గంటల 39 నిమిషాల రన్‌టైమ్ ఉండనుంది. ఈ ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌లో చివరి 20 నిమిషాలు క్లైమాక్స్ హైలెట్‌గా ఉండనుందని ఇటీవల జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మేకర్స్ వెల్లడించారు

## తల్లిని కావాలన్న కల ఇంకా సజీవమే..

తల్లి కాబోయే విషయంలో ఇప్పటికీ తనకు ఆలోచనలు ఉన్నాయని, సినీ నటి సమంత అన్నారు. భవిష్యత్‌లో అటువైపు అడుగు వేయనున్నట్లు తెలిపారు.

తాను తల్లిని కావాలన్న కోరిక ఎప్పుడూ ఉందని, అది ఇప్పటికీ సజీవమేనని సినీ నటి సమంత అన్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో సామ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ' . ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియోవేదికగా స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈ సిరీస్ యాక్షన్ ప్రియులను అలరిస్తోంది. ఇందులో సమంత తల్లి పాత్ర పోషిస్తూనే స్పై ఏజెంట్‌గా యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టారు. ఈ క్రమంలో ఓ ఆంగ్ల మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు.

"ఇప్పుడు తల్లి కావాలని అనుకోవడం మరీ ఆలస్యమని నేను అనుకోను. మాతృత్వాన్ని పొందాలని ఇప్పటికీ కలగంటున్నా. తల్లిగా ఉండటాన్ని నేను ఇష్టపడతాను. ఆ అనుభూతిని పొందాలని ఎప్పుడూ అనుకుంటూనే ఉంటా. అదొక అందమైన అనుభవం. ఆ సమయం కోసం నేను వేచి చూస్తున్నా. నేను ఇలా చెప్పగానే, అందరూ నా వయసు గురించి మాట్లాడతారు. అయితే, అదేమీ పెద్ద అవరోధం అవుతుందని నేను అనుకోవడం లేదు" అని చెప్పుకొచ్చారు.

'సిటాడెల్: హనీ బన్నీ'లో చైల్డ్ ఆర్టిస్ట్‌తో పనిచేయడం అరుదైన అనుభవమని సామ్ అన్నారు. తనతో నటించిన పాపకు అద్భుతమైన టాలెంట్ ఉందని కొనియాడారు. సెట్‌లో ఉన్నన్ని రోజులు తన సొంత కూతురితో ఉన్నట్లే ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకూ తాను చేసిన పాత్రల్లో హనీ పాత్ర ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని చెప్పారు. ఇక తన ఆరోగ్యం గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం తన జీవితంలో మంచి దశలో ఉన్నానని చెప్పిన సమంత.. తాను జీవించిన ప్రతి రోజూ తనకు దక్కిన గొప్ప అవకాశమని సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలల కిందట మయోసైటిస్‌తో బాధపడి దానిని నుంచి కోలుకుని ఇప్పుడిప్పుడే మళ్లీ సినిమాలు/వెబ్‌సిరీస్‌ల్లో నటిస్తున్నారు.



# అజయ్ దేవ్‌గణ్ బ్రేక్ తీసుకోలేదు

బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ హీరోగా రోహిత్ శెట్టి తెరకెక్కించిన చిత్రం 'సింగమ్ అగైన్'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వీరిద్దరూ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో 'రాజు చాచా' రోజులు గుర్తు చేసుకున్నారు. ఆ చిత్రానికి అజయ్ నిర్మాతగా వ్యవహరించి భారీ మొత్తంలో నష్టపోయారని తెలిపారు.



"అజయ్ దేవ్‌గణ్ హీరోగా అనిల్ తెరకెక్కించిన చిత్రం 'రాజు చాచా' . ఆ చిత్రానికి నేను కూడా వర్క్ చేశా. ఆ సినిమాకు అజయ్ నిర్మాతగా చేశారు. భారీ మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టారు. విడుదలయ్యాక కోట్లలో నష్టపోయారు. దాంతో ఆయన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటి నుంచి బయటకు వచ్చేందుకు బ్రేక్ లేకుండా వరుస పెట్టి సినిమాల్లో యాక్ట్ చేశారు. వచ్చిన ప్రతి అవకాశంలో భాగమయ్యారు. కొన్నేళ్లపాటు ఫోన్ కూడా మార్చలేదు. మనం సినిమా చేశాం. కాబట్టి ఇబ్బందులు ఎదుర్కొన్నా ఫర్వాలేదు కానీ.. నటీనటులు మాత్రం మనవల్ల ఇబ్బందిపడకూడదు అని ఆయన అనేవారు" అని అజయ్ స్నేహితుడు రోహిత్ శెట్టి తెలిపారు. దాదాపు 25 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కింది. అప్పట్లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమా ఇదే కావడం విశేషం. ఎన్నో అంచనాల మధ్య విడుదలై పరాజయం అందుకుంది.

సోషల్‌మీడియాలో వచ్చే మీమ్స్‌ను ఉద్దేశించి అజయ్ మాట్లాడారు. ఇప్పుడున్న రోజుల్లో మీమ్ కల్చర్‌కు అందరూ అలవాటు పడ్డారని తెలిపారు. "సినిమాల్లోని సన్నివేశాలకే కాకుండా నా ప్రకటనలపై కూడా కొంతమంది మీమ్స్ క్రియేట్ చేస్తుంటారు. వాటిని సీరియస్‌గా తీసుకోను. చూసినప్పుడు నవ్వుకుంటా. నేను మాత్రమే కాదు.. చాలామంది వాటిని సరదాగానే చూస్తున్నారు. ఎంజాయ్ చేస్తున్నారు. అందులో తప్పు లేదు. అదేవిధంగా ట్రోల్స్, విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు" అని అన్నారు.

ప్రజాభూమి

# బోర్డర్ గావస్కర్ ట్రోఫీకే ప్రాధాన్యం

పాకిస్థాన్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. అయితే, తమతో జరిగిన వన్డే సిరీస్‌కు ఆస్ట్రేలియా ప్రచారం కల్పించలేదని పాక్ తాత్కాలిక కోచ్ జేసన్ గిలెస్పీ అన్నాడు. పాకిస్థాన్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఆతిథ్య జట్టుతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాక్ 2-1తో కైవసం చేసుకుంది. పాకిస్థాన్ టీమ్ 12 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ గెలవడం విశేషం. అయితే, తమ పర్యటనకు ఆసీస్ ఏ మాత్రం ప్రచారం కల్పించడం లేదని పాక్ తాత్కాలిక కోచ్ జేసన్ గిలెస్పీ అన్నాడు. కానీ, త్వరలో ప్రారంభంకానున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నాడు.

"నిజం చెప్పాలంటే క్రికెట్ ఆస్ట్రేలియా ద్వారా మా వన్డే సిరీస్‌కు ఎలాంటి ప్రచారం జరగలేదు. ఇది కొంచెం ఆశ్చర్యం కలిగించింది. వారు (ఆస్ట్రేలియా) భారత్‌తో జరిగే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ టెస్ట్ సిరీస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. ఈ సిరీస్‌ను ప్రచారం చేయడంలో ఫాక్స్ క్రికెట్ (ఆస్ట్రేలియా మీడియా) గొప్పగా పని చేస్తోంది. క్రికెట్ ఆస్ట్రేలియా వేటికి ప్రాధాన్యం ఇస్తుందో తెలిసింది. ఇది వారి ఇష్టం. కానీ, నేను ఈ వన్డే సిరీస్ కోసం ఎలాంటి ప్రకటనలు లేదా ప్రమోషన్‌ను చూడలేదు" అని జేసన్ గిలెస్పీ వివరించాడు. ఆస్ట్రేలియా, పాక్ జట్ల మధ్య నవంబర్ 14 నుంచి మూడు టీ20ల సిరీస్ మొదలవనుంది. ఇదిలా ఉండగా.. ఆసీస్, భారత్మధ్య నవంబర్ 22 నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఆస్ట్రేలియా వేదికగా జరిగే ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇరుదేశాలు తమ జట్ల జట్లను ప్రకటించాయి. టీమ్ఇండియా తొలి బృందం ఆదివారం అర్ధరాత్రి బయల్దేరి వెళ్లింది. రెండో బృందం ఇవాళ ఉదయం పయనమైంది. మంగళవారం నుంచి భారత జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొనే అవకాశముంది. టీమ్ఇండియాకు ఈ సిరీస్ చాలా కీలకం. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే భారత్ 4-0తో ఈ సిరీస్‌ను సొంతం చేసుకోవాల్సి ఉంటుంది.







# అందుకే నుంచి బయటికి వచ్చా..
## నా లక్ష్యం అదే: కేఎల్ రాహుల్

గత సీజన్ వరకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు సారథిగా ఉన్న కేఎల్ రాహుల్ ఈ సారి మెగా వేలంలోకి వచ్చాడు. ఫ్రాంఛైజీని వీడటానికి గల కారణాలను అతడు తాజాగా వెల్లడించాడు.

ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కు కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ ఈ సారి మెగా వేలంలోకి వచ్చాడు. అతడిని రిటైన్ చేసుకోవడానికి ఎల్ఎస్‌జీ ఆసక్తి చూపినా కేఎల్ రాహుల్ అందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. గత సీజన్‌లో సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో లఖ్‌నవూ చిత్తుగా ఓడడంతో లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా బహిరంగంగా తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో రాహుల్ కినుక వహించాడని, దీంతో ఆ ఫ్రాంఛైజీకి దూరం కావాలని నిర్ణయించుకున్నాడట. అందుకే ఎల్ఎస్‌జీని వీడినట్లు తెలుస్తోంది. ఈ సారి అతడు కొత్త ఫ్రాంఛైజీ తరఫున ఆడాలని కోరుకుంటునట్లు తెలుస్తోంది. ఇటీవల రాహుల్ స్టార్‌స్పోర్ట్స్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు.

తాజాగా దానికి సంబంధించిన ప్రోమో విడుదల కాగా.. అందులో లఖ్‌నవూ ని వీడటానికి గల కారణాలను రాహుల్ వెల్లడించాడు. కొత్తగా ప్రారంభించాలనుకుంటున్నానని, తన ఆట ఆడేందుకు స్వేచ్ఛ అవసరం కాబట్టే జట్టు నుంచి బయటికి వచ్చానని రాహుల్ పేర్కొన్నాడు. జట్టు వాతావరణం తేలికగా ఉండి కొంత స్వేచ్ఛగా లభించే టీమ్ తరఫున ఆడాలనుకుంటున్నట్లు తెలిపాడు. రాహుల్ కొంతకాలం నుంచి భారత టీ20 జట్టుకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. దీనిపై అతడు స్పందించాడు. "నేను కొంతకాలం నుంచి టీ20 జట్టుకు దూరంగా ఉన్నాను. ఆటగాడిగా నేనెక్కడ సరిపోతానో నాకు తెలుసు. తిరిగి జట్టులోకి రావడానికి నేను ఏం చేయాలో తెలుసు. రాబోయే ఐపీఎల్ సీజనే అందుకు వేదిక. మళ్లీ జట్టులో స్థానం సంపాదించి నా క్రికెట్‌ను ఆస్వాదిస్తా. భారత టీ20 జట్టులోకి తిరిగి రావడమే నా లక్ష్యం" అని కేఎల్ రాహుల్ పేర్కొన్నాడు.

ఐపీఎల్ మెగా వేలం నవంబర్ 24, 25 తేదీల్లో జరగనుంది. కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉండటం, వికెట్‌కీపర్ కావడంతో ఫ్రాంఛైజీలు రాహుల్ కోసం తీవ్రంగా పోటీపడే అవకాశముంది. ప్రస్తుతం అతడు బోర్డర్-గావస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు.



# ముంబా జోరు

ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో యు ముంబా జోరు కొనసాగుతోంది. ఆదివారం హెూరాహెూరీగా సాగిన మ్యాచ్‌లో ఆ జట్టు 35-33 తేడాతో యూపీ యోధాస్‌పై విజయం సాధించింది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో యు ముంబా జోరు కొనసాగుతోంది. ఆదివారం హెూరాహెూరీగా సాగిన మ్యాచ్‌లో ఆ జట్టు 35-33 తేడాతో యూపీ యోధాస్‌పై విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో వెనుకబడ్డ ముంబా.. ఆ తర్వాత గొప్పగా పుంజుకుని గెలుపు వైపు నిలిచింది. అజిత్ (8), రోహిత్ (8) ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. యోధాస్ తరఫున భరత్ (11) రాణించాడు.

ఆరంభం నుంచి పాయింట్ల కోసం రెండు జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. ఆధిపత్యం చేతులు మారుతూ వచ్చింది. తొలి అర్ధభాగం ముగిసే సరికి యోధాస్ ఒక్క పాయింట్ (17-16)తో ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత ముంబా పుంజుకుంది. రైడింగ్, ట్యాక్లింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసింది. ఆఖర్లో ఒత్తిడిని దాటి అయిదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మరో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 39-23తో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. హరియాణా జట్టులో రాహుల్ (8), మహమ్మద్రెజా (7), వినయ్ (7) మెరిశారు.

# భారత్ పైకి కొత్త ఆరంభ అస్త్రం

భారత్‌తో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌కు ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను ఎవరు ఆరంభిస్తారనే ప్రశ్నకు సమాధానం దొరికేసింది. ఇటీవల భారత్-ఎతో అనధికార టెస్టులో ఓపెనర్‌గా రాణించిన నాథన్ మెక్‌స్వీనీకి ఆసీస్ సెలక్టర్లు అవకాశమిచ్చారు. పెర్త్‌లో నవంబరు 22న ఆరంభమయ్యే తొలి టెస్టు కోసం ప్రకటించిన ఆస్ట్రేలియా జట్టులో అతడికి చోటు దక్కింది. ఈ మ్యాచ్ కోసం ఎంపికైన 13 మందిలో మరో కొత్త ముఖం ఉంది. పరిమిత ఓవర్ల క్రికెట్లో నిలకడగా రాణిస్తున్న వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్‌కు తొలిసారి టెస్టుల్లో అవకాశం దక్కింది. అలెక్స్ కేరీకి తోడుగా ఇంగ్లిస్‌ను ప్రత్యామ్నాయ కీపర్‌గా ఎంపిక చేశారు. మెక్‌స్వీనీ భారత్-ఎతో తొలి అనధికార టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో 39, 88 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా దేశవాళీ ఫస్ట్‌క్లాస్ టోర్నీ షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో అతను నిలకడగా రాణించాడు. దిగ్గజ ఆటగాడు డేవిడ్ వార్నర్ రిటైరయ్యాక ఉస్మాన్ ఖవాజాకు తోడుగా సరైన ఓపెనర్ లేక ఆసీస్ ఇబ్బంది పడుతోంది. స్టీవ్ స్మిత్ కొంత కాలం ఓపెనింగ్ చేసినా రాణించలేకపోయాడు. భారత్‌తో సిరీస్‌కు మార్కస్ హారిస్, సామ్ కొన్‌స్టాస్, కామెరూన్ బాన్‌క్రాఫ్ట్‌ల పేర్లను కూడా పరిశీలించినప్పటికీ.. మెక్‌స్వీనీకే సెలక్టర్లు ఓటేశారు. సిరీస్‌లో భారత్, ఆసీస్ అయిదు టెస్టుల్లో తలపడతాయి.




ఛాంపియన్స్ ట్రోఫీ ముసాయిదా షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్ వేదికగా జరగాల్సి ఉంది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు సిద్ధమవుతున్న వేళ.. ఇబ్బందులు తప్పడం లేదు. పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది జరగాల్సి ఉన్న ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై సందిగ్ధం కొనసాగుతోంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ..
## పాక్ ప్రభుత్వ నిర్ణయంపైనే పీసీబీ ఆశలు!

భారత జట్టు అక్కడికి వెళ్లేది లేదని ఇప్పటికే బీసీసీఐ స్పష్టంచేసింది. ఇదే విషయాన్ని పాక్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ నివేదించింది. దీంతో పాక్‌కు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. హైబ్రిడ్ మోడల్‌కు ఒప్పుకొనేది లేదంటూ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా.. ఒకవేళ టోర్నీ రద్దయితే ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి. భారత్ లేకుండా ఆడించినా, టోర్నీ నిర్వహించినా ఫలితమదే. దీంతో ఈ నిర్ణయాన్ని తమ ప్రభుత్వం చేతుల్లో పెట్టాలని పీసీబీ నిర్ణయించింది. ఈమేరకు ఐసీసీ పంపిన ఈ-మెయిల్‌ను ప్రభుత్వానికి పీసీబీ పంపినట్లు వార్తలు వస్తున్నాయి."ఐసీసీ నుంచి మాకు మెయిల్ వచ్చింది. బీసీసీఐ తన జట్టును పంపించడం లేదనేది అందులో సమాచారం. ఐసీసీ టోర్నీ అయిన ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌కు టీమ్ఇండియా రాదు. ఇదే విషయాన్ని పాకిస్థాన్ ప్రభుత్వానికి పీసీబీ పంపింది. సర్కారు ఇచ్చే సూచనలు, సలహాలపైనే తదుపరి నిర్ణయం ఆధారపడి ఉంటుంది" అని పీసీబీ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ట్రోఫీ కోసం ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది. ఐసీసీ మాత్రం షెడ్యూలింగ్ పేరుతో దాన్ని రద్దు చేసే యోచనలో ఉన్నట్లు వార్తలూ వచ్చాయి. హైబ్రిడ్ మోడల్‌కు పాక్ అంగీకరిస్తే.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ లేదా షార్జా వేదికగా నిర్వహించే అవకాశం ఉంది. భారత్ నిర్ణయాన్ని మాత్రం పాక్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్, ఇంజమాముల్ హక్ తప్పుబట్టారు. ఐసీసీ టోర్నీలను బీసీసీఐ ఓ జోక్‌గా మార్చేసిందని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత జట్టు వస్తే సకల మర్యాదలు చేసి, సాదరంగా ఆహ్వానిస్తామని ఇప్పటికే పాక్ కెప్టెన్ రిజ్వాన్ తెలిపిన సంగతి తెలిసిందే. అయితే, భద్రతాపరమైన కారణాలతో టీమ్ఇండియాను పంపేందుకు బీసీసీఐ అంగీకరించడం లేదు.

# అర్జున్‌కు తొలి ఓటమి



చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నీలో యువ సంచలనం అర్జున్ ఇరిగేశి జోరుకు కళ్లెం పడింది. టోర్నీలో అతనికి తొలి ఓటమి ఎదురైంది. ఆదివారం ఆరో రౌండ్లో ఈ తెలంగాణ గ్రాండ్‌మాస్టర్‌పై 48 ఎత్తుల్లో అరవింద్ విజయం సాధించాడు. నల్లపావులతో ఆడిన అర్జున్ మధ్యలో తడబడ్డాడు. ఈ పోటీల్లో అరవింద్‌కు ఇదే తొలి విజయం. ఓటమి ఎదురైనా 4 పాయింట్లతో అర్జున్.. అరోనియన్‌తో కలిసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరో గేమ్‌లో అరోనియన్‌తో విదిత్ డ్రా చేసుకున్నాడు. మరోవైపు ఛాలెంజర్స్ విభాగంలో రౌనక్ సాధ్వానితో గేమ్‌ను ద్రోణవల్లి హారిక డ్రాగా ముగించింది. వైశాలిపై అభిమన్యు, కార్తికేయన్‌పై మెండోంకా గెలిచారు.